పత్రికాప్రకటన కాకినాడ, 28.6.2019

జిల్లాలో నాన్ మస్టర్ రోల్స్ (ఎన్ ఎం ఆర్) ఉద్యోగులు, కార్మికులకు నిర్ణయించిన కనీస వేతనాలు పటిష్టంగా అమలు జరిగేట్లు చూడాలని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి అధ్యక్షతన ఆయన చాంబరులో జిల్లా ఎన్ ఎం ఆర్ వేతన నిర్ణయ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లాలో ఎన్ ఎం ఆర్ విధానంలో పనిచేస్తున్న స్కిల్డ్, సెమి స్కిల్డ్, అన్ స్కిల్డ్ ఉద్యోగులకు, కార్మికులకు కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా ప్రస్తుతం అమలో ఉన్న వేతనాలను 3.7 శాతం మేరకు పెంచేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. జిల్లాలో ఎన్ ఎం ఆర్ ఉద్యోగులకు జాబ్ మార్కెట్ డిమాండ్ మేరకు కనీస వేతనాలకు మించే వేతనాలు లభిస్తున్నాయని, అయితే ఎక్కడైనా కనీస వేతనాలు సక్రమంగా అమలు కాకుంటే ఆయా సంస్థలపై తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కార్మిక శాఖను ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ యం.వి.గోవిందరాజులు, సిపిఓ కెవికె రత్నబాబు, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ డి.శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ ఎన్.బుల్లిరాణి, పరిశ్రమల కేంద్ర జిఎం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)